



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






సంపుటి: 04 సంచిక: 171 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 29 సోమవారం జులై 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-


# టార్గెట్ 2026



ఆర్థిక సంవత్సరం( 2024-25) కు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మహానగరానికి పెద్ద పీట వేసిందనే చెప్పవచ్చు.సమైక్య, ప్రత్యేక పాలనలోనూ గతంలో ఎన్నడూ లేని విధంగా సర్కారు జీహెచ్ఎంసీకి బడ్జెట్ లో తగిన ప్రాధాన్యతనిస్తూ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న జీహెచ్ఎంసీకి రూ.3065 కేటాయింపులు జరపటంతో బల్దియాకు కాస్త ఊరట కల్గింది. వర్తమాన ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జీహెచ్ఎంసీకి రూ. 5 వేల కోట్లను కేటాయించాలని కావాలని అధికారులు కోరగా రూ. 3065 కేటాయించటంతో పాటు హైదరాబాద్ మహానగరంలో ప్రత్యేకంగా మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ఏకంగా రూ.10 వేల కోట్లను కూడా కేటాయించటం జీహెచ్ఎంసీ చరిత్రలోనే ఫస్ట్ టైమ్ గా చెప్పుకోవచ్చు.

## గ్రేటర్ పై కాంగ్రెస్ గురి...

## ఎన్నడూ లేని విధంగా వరాల జల్లు

## అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీకు సైతం రూ. 200 కోట్లు కేటాయించిన సర్కారు

## ప్రత్యేక మౌలిక వసతుల ఏర్పాటుకు రూ.10 వేల కోట్లు

## మూసీ సుందరీకరణకు బడ్జెట్ లో రూ.1500 కోట్లు

**హైదరాబాద్, జూలై 28** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆపరేషన్ కి తెరదీసిందా అన్న ప్రశ్నకు రాష్ట్ర బడ్జెట్‌లో చేసిన కేటాయింపులే అవునని సమాధానం చెబుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మహానగరాభివృద్ధికి సర్కారు వరాల జల్లు కురిపించింది.సమైక్య పాలనతో పాటు 2014 తర్వాత ప్రత్యేక పాలనలోనూ ఈ స్థాయిలో నిధులు కేటాయించిన దాఖలాల్లేవు. పైగా గ్రేటర్ ప్రజల జీవితాలను ప్రభావితం చేసే జీహెచ్ఎంసీ, జలమండలి, హెచ్ఎండీఏ, హైదరాబాద్ మెట్రో రైలు వంటి ఇతరాత్ర విభాగాలు స్టేట్ బడ్జెట్ పైనే ఆశలు పెట్టుకుని పంపిన ప్రతిపాదనలకు అంతంతమాత్రంగా నిధుల కేటాయింపులు జరిగేవి.కానీ ఈ సారి సిటీలో అభివృద్ధి, మౌలిక వసతుల నిర్వహణలో

మిగతా 2లో

## కొత్త రాజకీయ పార్టీ...

# 'జన్ సురాజ్'!

### అక్టోబర్ 2 పార్టీ పేరు, లాంచ్ డేట్ ఫిక్స్

### ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్..!



ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కొత్త రాజకీయ పార్టీని స్థాపించబోతున్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా జన్ సురాజ్ పార్టీని నెలకొల్పబోతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆయన జన సురాజ్ పేరుతో పాదయాత్ర చేపడుతున్న చేపడుతున్న విషయం తెలిసిందే.

2

## నాణ్యతతో రహదారులు నిర్మాణం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



రాష్ట్రంలో పేదల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

2

## గోడమీది పిల్లిలా ఎంఐఎం..

### ఎవరు అధికారంలో ఉంటే వారి చెంతకు:

### కేంద్ర మంత్రి బండి సంజయ్



రాష్ట్రంలో ఎంఐఎం గోడమీది పిల్లిలాంటిదని, ఎవరు అధికారంలో ఉంటే వారి చెంతకు చేరుతుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. అధికారం పోగానే వారితో సంబంధాలు తెంపేసుకుంటుందని విమర్శించారు.

2

## మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డికి నివాళి



కేంద్ర మాజీ మంత్రి ఎస్. జైపాల్ రెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని స్ఫూర్తి స్థల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు నివాళులు అర్పించారు.

2

# లిక్కర్ రేట్లు పెంపు?

### ప్రత్యామ్నా ఆదాయ మార్గంపై సర్కార్ నజర్

### 15 తర్వాత మద్యం రేట్లు పెంచే యోచనలో ప్రభుత్వం

### రూ. 40 కోట్లు వస్తాయని అంచనా...

**నల్గొండ, జూలై 28,** ఈ దేశంలో మందు బాబులకు మించిన దేశభక్తులు ఉన్నారా అని ఓ సినిమాలో ఓ పాత్ర అడుగుతుంది. ప్రభుత్వాన్ని నడిపేది కేవలం మందు బాబులే అని అర్థం వచ్చేలా అతని స్పీచ్ ఉంటుంది. వినడానికి అతిశయోక్తి గా అనిపించినా..ప్రస్తుత ప్రభుత్వాలకు మందు బాబులే ఆదాయ మార్గాలుగా కనిపిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, హామీలు నెరవేర్చాలంటే తప్పనిసరిగా ఆదాయం పెంచుకోవాలి. ఇప్పటికిప్పుడు ధరలు పెంచినా జనం నుంచి తీవ్ర ఆగ్రహం వస్తుంది. అందుకే ప్రత్యామ్నాయ మార్గం ఏదైనా ఉందంటే అది లిక్కర్ రేట్లు పెంచడం ఒక్కటే మార్గం. తెలంగాణ సర్కార్ ఇప్పుడు అదే దిశగా ఆలోచిస్తోంది. ఆగస్టు 15 తర్వాత లిక్కర్ రేట్లు రెట్టింపు చేసి ఆదాయాన్ని భారీగా సమకూర్చుకోవాలని రేవంత్ సర్కార్ ఆలోచిస్తోంది.ఈ సంవత్సరం లిక్కర్ అమ్మకాల ద్వారా రూ.40 వేల కోట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు అధికారులు. గత ఏడాది మద్యం అమ్మకాల ద్వారా రూ.36,493 కోట్ల మేరకు ఆదాయం వచ్చింది. గత ఆర్థిక సంవత్సరంలో వరుస ఎన్నికలు ఉండటంతో మద్యం



అమ్మకాలకు కలిసొచ్చింది. ఎన్నికలలో మద్యం ఏరులై పారింది. రాజకీయ నాయకులు డబ్బుకు లెక్క చేయక అటు కార్యకర్తలు, ఇటు ఓటర్లకు మద్యం వాళ్ల సొంత డబ్బులు ఖర్చుపెట్టి ఉచితంగా అందించడంతో మద్యం అమ్మకాలు జోరందుకున్నాయి.అయితే ఈ ఏడాది కూడా పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మద్యం అమ్మకాలు బాగానే ఉంటాయని అంచనాలు ఉన్నాయి. కల్తీ మద్యం పైనా ప్రభుత్వం దృష్టిపెట్టింది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే చీప్ లిక్కర్ ను అదుపుచేస్తేనే సత్ఫలితాలు వస్తాయని రాష్ట్ర సర్కార్ భావిస్తోంది. మద్యం ధరలు 20 శాతం పెంచితే బాగుంటుందని భావిస్తోంది ప్రభుత్వం.

## బోనాల పండుగ శుభాకాంక్షలు

### అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం భట్టి



ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలి బోనాల పండుగ ఇది అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. భాగ్యనగర ప్రజలకు భట్టి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల ఉత్సవాల్లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన పట్టువస్త్రాలు సమర్పించారు.

2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

### నాణ్యతతో రహదారుల నిర్మిణానం

ఖమ్మం : రాష్ట్రంలో పేదల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో సుమారు రూ.2.5 కోట్ల ఖర్చుతో నిర్మించనున్న కిష్టాపురం- తురకగూడెం, తురకగూడెం- చితల్‌తండా రహదారుల నిర్మాణాలకు, పాలేరులో సైడ్‌డ్రైన్ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులను నాణ్యతతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 37మందికి రూ.8.16 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగడ్ల నర్సింహారావు అనారోగ్యంతో మృతిచెందడంతో ఆదివారం జుజ్జుల్‌రావుపేటలోని ఆయన నివాసానికి వెళ్లి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, బోడా మంగీలాల్, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### గోడమీది పిల్లిలా ఎంఐఎం..

హైదరాబాద్: రాష్ట్రంలో ఎంఐఎం గోడమీది పిల్లిలాంటిదని, ఎవరు అధికారంలో ఉంటే వారి చెంతకు చేరుతుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. అధికారం పోగానే వారితో సంబంధాలు తెంపేసుకుంటుందని విమర్శించారు. పాతబస్తి లాల్‌దర్వాజ బోనాల సందర్భంగా చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, ఎంఐఎం నేత అక్బరుద్దీన్ అన్నదమ్ములయ్యారన్నారు. అక్బరుద్దీన్‌ను డిప్యూటీ సీఎం చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారని చెప్పారు. దమ్ముంటే అక్బరుద్దీన్ కొడంగల్ నుంచి పోటీచేయాలని, డిపాజిట్ కూడా రాకుండా చేస్తామన్నారు. కొన్ని ప్రాంతాల్లో బోనాలను అడ్డుకుంటున్నారని, ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా చూడాలన్నారు. అమ్మవారి ఆశీస్సులతో అందరూ ఆనందంగా ఉండాలని కోరుకున్నానని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలో రాగానే భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తామని తెలిపారు. తాను హిందువుల తరపున పక్కా మాట్లాడుతానని, అయితే ఇతర మతాలకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు

### మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డికి నివాళి

హైదరాబాద్: కేంద్ర మాజీ మంత్రి ఎస్. జైపాల్ రెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని స్ఫూర్తి స్థల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు నివాళులు అర్పించారు. రేవంత రెడ్డి మాట్లాడుతూ 'జైపాల్ రెడ్డి తన జీవితాన్ని తెలంగాణ కోసం త్యాగం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన పాత్ర మరువలేనిది. ఆయన జీవితం స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలకు అనుగుణంగానే తెలంగాణలో పాలన సాగిస్తాం" అన్నారు. ఈ నివాళి కార్యక్రమానికి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు:

హైదరాబాద్: ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలి బోనాల పండుగ ఇది అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. భాగ్యనగర ప్రజలకు భట్టి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల ఉత్సవాల్లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శనం చేసుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బోనాల ఉత్సవాలకు మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. బోనాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల కోట్లు నిధులు కేటాయించిందన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి తాజా బడ్జెట్‌లో పది వేల కోట్ల రూపాయలు కేటాయించామని భట్టి తెలియజేశారు. తెలంగాణలో వారసత్వ సంపదను కాంగ్రెస్ ప్రభుత్వం పరిరక్షిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు సామరస్యంగా నివసిస్తున్న నగరం హైదరాబాద్ అని కొనియాడారు. హైదరాబాద్ ను అత్యంత సెఫ్టీ నగరంగా తీర్చిదిద్దుతామని భట్టి స్పష్టం చేశారు.

## టార్గెట్ 2026

కీలక పాత్ర పోషించే వివిధ విభాగాలు ఊహించని విధంగా సర్కారు నిధులు కేటాయించింది. జీహెచ్‌ఎంసీ మొదలుకుని జంట నగరవాసుల దాహార్తిని తీర్చే జలమండలితో పాటు గ్రేటర్ పరిధిలో ఔటర్ బయటనున్న స్థానిక సంస్థల పరిధిలో ఆస్తుల పరిరక్షణ, విపత్తుల నివారణ కోసం ఇటీవలే ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్, అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కు సైతం రూ. 200 కోట్లను సర్కారు కేటాయించింది. ఆర్థిక సంవత్సరం( 2024-25) కు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మహానగరానికి పెద్ద పీట వేసిందనే చెప్పవచ్చు.సమైక్య, ప్రత్యేక పాలనలోనూ గతంలో ఎన్నడూ లేని విధంగా సర్కారు జీహెచ్‌ఎంసీకి బడ్జెట్ లో తగిన ప్రాధాన్యతనిస్తూ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న జీహెచ్‌ఎంసీకి రూ.3065 కేటాయింపులు జరపటంతో బల్దియాకు కాస్త ఊరట కల్గింది. వర్తమాన ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జీహెచ్‌ఎంసీకి రూ. 5 వేల కోట్లను కేటాయించాలని కావాలని అధికారులు కోరగా రూ. 3065 కేటాయించటంతో పాటు హైదరాబాద్ మహానగరంలో ప్రత్యేకంగా మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ఏకంగా రూ.10 వేల కోట్లను కూడా కేటాయించటం జీహెచ్‌ఎంసీ చరిత్రలోనే ఫస్ట్ టైమ్ గా చెప్పుకోవచ్చు.జీహెచ్‌ఎంసీకి రూ.3065, జలమండలికి రూ.3385 కోట్లు, హెచ్‌ఎండీఏకు రూ.500 కోట్లు, మెట్రో రైలు విస్తరణ (పాతబస్తీ)కి రూ.500 కోట్లు, ఏయిర్ పోర్టు మెట్రోరైలుకు రూ.100 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలుకు రూ. 500 కోట్లు, హైడ్రాకు రూ. 200 కోట్లు, మూసీ సుందరీకరణ కు రూ.1500 కోట్లు, జీహెచ్‌ఎంసీ పరిధిలో మౌలిక వసతుల మెరుగుకు రూ. 3050 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, ఎంఎంటీఎస్ కు జరిపిన రూ.50 కోట్లతో మొత్తం రూ.20 వేల కోట్లు కేటాయించిందంటే ముమ్మందు హైదరాబాద్ మహానగరంలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధితో పాటు ఆత్యాధునిక రవాణ వ్యవస్థ మెట్రోరైలు కూడా కొత్తగా పలు ప్రాంతాలకు అందుబాటులోకి రానుంది. ఈ బడ్జెట్ లో జరిపిన కేటాయింపులతో త్వరలోనే హైడ్రా యాక్షన్ లోకి రావటంతో పాటు మూసీ సుందరీకరణ, నగరంలో మౌలిక వసతులను మెరుగుపరిచే పనులను ప్రారంభించనున్నారు.భాగ్యనగర్ జీవనది అయిన మూసీ ప్రక్షాళన, పరిరక్షణ, సుందరీకరణ కు సంబంధించిన ఆర్థికంగా లైన్ క్లియర్ అయినట్టేనని చెప్పవచ్చు. ఏళ్ల తరబడి కాలుష్య కాసారంగ మారిన మూసీ ప్రక్షాళన, సుందరీకరణతో పాటు ఎకలాజికల్, హెరిటేజ్, మెట్రో, టూరిజం నాలుగు జోన్లుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రాన్ని రూ. 10 వేల కోట్ల అభ్యర్థించినా, ఫలితం దక్కలేదు. కొత్త సర్కారు కొలువుదీరిన నాటి నుంచి మూసీపై ప్రత్యేక చొరవ చూపటంతో పాటు మూసీ సుందరీకరణ కోసం రాష్ట్ర బడ్జెట్ లో రూ.1500 కోట్లను కేటాయించి, సర్కారు చిత్తశుద్ధిని చాటుకుందని చెప్పవచ్చు. మూసీ పరివాహక ప్రాంతాన్ని పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ షిప్ (పీపీపీ) పద్దతిలో అభివృద్ధి చేయాలని భావిస్తున్న సర్కారు బడ్జెట్ లో కేటాయించిన రూ.1500 కోట్లను స్థల సేకరణ, మూసీలో కాలుష్య నివారణ కోసం వినియోగించనున్నట్లు సమాచారం.2020 డిసెంబర్ లో జరిగిన జీహెచ్‌ఎంసీ ఎన్నికలు జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలను గెల్చుకుని మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు చేపట్టింది. బీఆర్ఎస్ పార్టీ తరపున బంజారాహిల్స్ డివిజన్ ను గెలుపొంది గద్వాల్ విజయలక్ష్మి మేయర్ గా 2021 ఫిబ్రవరి 11న ఎన్నికయ్యారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 11 తో ఆమె తన నాలుగేళ్ల పదవీ కాలం, అలాగే 2026 ఫిబ్రవరి లో కౌన్సిల్ పదవీకాలం ముగియనుంది. హైదరాబాద్ సిటీ అభివృద్ధి కోసం బడ్జెట్ లో జరిపిన భారీ కేటాయింపులతో ఎన్నికలొచ్చే లోపు మహానగర ప్రజలకు విజుబిలిటీగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నది సర్కారు వ్యూహంగా కన్పిస్తుంది.

### కొత్త రాజకీయ పార్టీ 'జన్ సురాజ్'!

బీహార్: ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కొత్త రాజకీయ పార్టీని స్థాపించబోతున్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా జన్ సురాజ్ పార్టీని నెలకొల్పబోతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆయన జన సురాజ్ పేరుతో పాదయాత్ర చేపడుతున్న చేపడుతున్న విషయం తెలిసిందే. అదే పేరును పార్టీకి పెట్టబోతున్నట్లుగా ఆదివారం ప్రకటించారు. పట్నాలోని బాపు సభాఘర్‌లో జన్ సురాజ్ పార్టీని ప్రారంభిస్తామని.. లక్ష మందికిపైగా ఆఫీస్ బేరర్లతో పార్టీ ప్రారంభమవుతుందన్నారు. తాను జన్ సురాజ్ పార్టీకి పార్టీ సభ్యులు నాయకులను ఎన్నుకుంటారని ఎన్నికల వ్యూహకర్త తెలిపారు. బిహార్‌కు మంచి ప్రత్యామ్నాయం లేదన్నారు. మెరుగైన విద్య, ఉద్యోగాలు, ఆరోగ్య సంరక్షణ కోసం బిహార్‌కు చెందిన తర్వాతి తరాల ప్రజలు రాష్ట్రం విడిచి వెళ్లకుండా కృషి చేయాలన్నారు. భవిష్యత్తు తరాలు మంచి రేపటి కోసం.. మీరంతా కష్టపడాలని కార్యకర్తలకు సూచించారు. 2025లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ప్రకటించారు. పార్టీ నాయకత్వం గురించి మాట్లాడుతూ.. ఏడుగురు సభ్యుల కమిటీ ఆగస్టు 15 నుంచి ఆగస్టు 20 వరకు పార్టీలోని 25 అత్యున్నత పదవులకు ఎన్నికలు నిర్వహిస్తుందని చెప్పారు. కమిటీలో సమస్తిపూర్ నుంచి డాక్టర్ భూపేంద్ర యాదవ్, బెగుసరాయ్ నుంచి ఆర్ఎన్ సింగ్, రిటైర్డ్ ఐఏఎస్ సురేశ్ శర్మ, సివాన్ నుంచి న్యాయవాది గణేశ్ రామ్, తూర్పు చంపారన్ నుంచి డాక్టర్ నసీమ్, భోజ్‌పూర్ నుంచి రిటైర్డ్ ఐఏఎస్ అరవింద్ సింగ్, ముజఫర్‌పూర్ నుంచి స్వర్ణలతా సాహ్నీ ఉంటారని కిశోర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్ సైతం మనుమరాలు జాగృతి ఠాకూర్ హాజరయ్యారు.

# వచ్చే ఏడాది పండుగలు ఖరారు

### యాదగిరిగుట్టలో విద్వత్సభ

**యాదగిరిగుట్ట, జూలై 28** : రాబోయే శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలో(2025) పండుగల జాబితాను ఖరారు చేశారు. యాదగిరిగుట్టలోని శ్రీహయగ్రీవ గాయత్రి ఆశ్రమం, లక్ష్మీనృసింహ వేదవిద్యాలయంలోని ఐనవోలు అనంతమల్లయ్య సిద్ధాంతి ప్రాంగణంలో తెలంగాణ విధ్వత్సభ అష్టమ వార్షిక విద్వత్సమ్మేళనం-2024 రెండు రోజులపాటు వైభవోపేతంగా సాగింది. పండితులు, ప్రముఖ సిద్ధాంతులు, ప్రధానార్చకులు, పురోహితులు ఆదివారం ముగింపు పలికారు. భద్రకాళి దేవస్థాన ధర్మకర్త శేషశర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తూండ్ల కమలాకరశర్మ ధర్మశాస్త్ర విషయాలను ప్రవచించారు. జ్యోతిష్య పండితులు, సిద్ధాంతులతో విద్వద్గోష్టి నిర్వహించారు.

పాండురంగ ఆశ్రమ నిర్వాహకులు అప్పాల సత్యనారాయణశర్మ, ఓరుగంటి మనోహరశర్మ సిద్ధాంతి, హయగ్రీవ గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు, యాదగిరిగుట్ట దేవస్థాన ప్రధానార్చకుడు నల్లన్‌థీఘళ్ లక్ష్మీనరసింహాచార్యులను సత్కరించారు. కార్యక్రమానికి చంద్రశేఖర్‌శర్మ అధ్యక్షత వహించగా విద్వత్సభ సలహాదారులు ఆకెళ్ల జయకృష్ణ శర్మ, ఉపాధ్యక్షుడు శ్రీమాన్ తి.న.చ.సం. కృష్ణమాచార్య సిద్ధాంతి, ప్రధాన కార్యదర్శి దివ్యజ్ఞాన సిద్ధాంతి, సంయుక్త కార్యదర్శి గాడిచర్ల నాగేశ్వరశర్మ సిద్ధాంతి, చికిలి లక్ష్మీవెంకటేశ్వరశాస్త్రి సిద్ధాంతి, శృంగేరి ఆస్థాన పండితులు, పౌరాణికులు బాచంపల్లి సంతోష్ కుమారశాస్త్రి, ఈవో భాస్కర్‌రావు, చైర్మన్ నరసింహమూర్తి పాల్గొన్నారు.

'విశ్వావసు'లో ముఖ్య పండుగలు ఇలా

%2025 మార్చి 3న ఉగాది, ఏప్రిల్ 6న శ్రీరామనవమి, ఏప్రిల్ 30న అక్షయ తృతీయ, డోలా గౌరీవ్రతం, మే 10న స్మార్త నృసింహజయంతి, శని త్రయోదశి, మే 11న వైష్ణవ నృసింహజయంతి, అగ్ని కర్తరీ ప్రారంభం, మే 22న హనుమజ్జయంతి, జూలై 6న సర్వేషాం ఏకాదశి(తొలి ఏకాదశి), అగస్టు 8న వరలక్ష్మీ వ్రతం, ఆగస్టు 16న కృష్ణాష్టమి, ఆగస్టు 27న వినాయక చతుర్థి, సెప్టెంబర్ 21న మహాలయ అమావాస్య, అక్టోబర్ 22న దేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం, అక్టోబర్ 30న దుర్గాష్టమి(బతుకమ్మ పండుగ), నవంబర్ 1న మహార్నవమి, నవంబర్ 2న విజయదశమి, నవంబర్ 19న నరక చతుర్ధశి, నవంబర్ 20న దీపావళి, ధనలక్ష్మి పూజ, 21న కేదార వ్రతం, డిసెంబర్ 16న ధనుర్మాస వ్రతారంభం, 2026లో జనవరి 14న భోగి, మకర, 15న సంక్రాంతి, జనవరి 23న వసంత పంచమి, జనవరి 25న రథ సప్తమి, ఫిబ్రవరి 15న మహా శివరాత్రి, మార్చి 3న హెూలి పండుగలను జరుపాలని నిశ్చయించారు.

పుష్కర : 2025 మే 14 వైశాఖ బుధవారం రాత్రి 10.35 గంటలకు సరస్వతి నదీ ప్రవేశం. (పుష్కర స్నానారంభం గురువారం అరుణోదయ వేళ నుంచి)

మూఢ్య నిర్ణయం : 2025 జూన్ 9న, జ్యేష్ఠ శుద్ధ సోమవారం నుంచి జూలై 9న,అషాఢ శుద్ధ బుధవారం వరకు గురు మౌఢ్యం. 2025 డిసెంబర్ 26న, మార్గశిర బుధవారం నుంచి 2026 ఫిబ్రవరి 17 మాఘ మంగళవారం వరకు శుక్ర మౌఢ్యం

గ్రహణములు : 2025 సెప్టెంబర్ 7న, భాద్రపద శుద్ధ ఆదివారం చంద్రగ్రహణం. 2026 మార్చి 3న, ఫాల్గుణ శుద్ధ ముంగళవారం చంద్రగ్రహణం



అక్షర విజేత

# పేదలకు భూమి దక్కేవరకు పోరాటం

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు



అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:అర్హులైన పేదలకు భూమి దక్కేవరకు పోరాడటమే ముదిగొండ భూ పోరాట అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అన్నారు. ముదిగొండ అమరవీరుల 17వ వర్ధంతి కార్యక్రమం స్థానిక మంచికంటి భవన్లో ఆదివారం జరిగింది. ముందుగా అమరవీరుల స్థూపానికి పార్టీ సీనియర్ నాయకులు వై.వెంకటేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ పదిహేడు సంవత్సరాల క్రితం పేదలకు ఇళ్ల స్థలాలు కావాలని రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నిర్వహించిన పోరాటాలు ఎంతోమంది పేదలను భూమి కొరకు ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకొచ్చేలా చేసాయని గుర్తు చేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి హెచ్చరికలు లేకుండా పాశవికంగా ముదిగొండలో కాల్పులు జరిపిందని ఆయన విమర్శించారు. శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న సిపిఎం శ్రేణులు హాజరైన ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం కాల్పులు జరిపిందని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సాగించిన నరమేధానికి ఏడుగురు అమరవీరులు బలయ్యారని అన్నారు. తర్వాత వచ్చిన పాలకులు కూడా పేదలకు భూమి ఆశ చూపించి ఓట్లు దండుకున్నారే తప్ప భూ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ప్రభుత్వాలు ఏవైనా ప్రజల పట్ల నిరంకుశంగా వ్యవహరించుతున్నాయని ఈ పద్ధతి విడనాడి ప్రజలు న్యాయమైన సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వాలు పూనుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేయకుండా పేపర్ ప్రకటనలకు పరిమితం కాకుండా తక్షణమే ఆచరణ రూపంలోకి తీసుకురావాలని ఆయన అన్నారు. ముదిగొండ అమరవీరుల స్ఫూర్తితో అర్హులైన పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు భూ పంపిణీ జరిగే వరకు పోరాటాలు కొనసాగించడమే ముదిగొండ భూ పోరాట అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ భూక్య రమేష్ పట్టణ కమిటీ సభ్యులు సందకూరి లక్ష్మి జునుమాల నగేష్ నందిపాటి రమేష్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సమ్మయ్య నాయకులు ఊపేశ్ సూరం ఐలయ్య చంద్రన్న రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో మెరిసిన గిరిజన ఆణిముత్యం ధర్మసోత్ సింధు ప్రియా.

అక్షర విజేత తల్లాడ:గోవాలో జరిగిన 18వ జాతీయస్థాయి యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ గేమ్స్ ఛాంపియన్షిప్ పోటీలో తల్లాడ మండలం రంగం బంజర గ్రామంలో నివసిస్తున్న వ్యవసాయ కుటుంబానికి చెందిన ధర్మసొత్ దశరథ్ నాయక్ శిల్పా కూతురైన గిరిజన ముద్దుబిడ్డ అయినా ధర్మసొత్ సింధుప్రియ బంగారు పతాకాన్ని గెలుచుకున్నారు. మొదటి నుంచి గేమ్స్ అంటే చాలా ఇష్టం వాళ్ల నాన్నగారికి ఖమ్మం ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ లో బి.జడ్.సి సెకండియర్ చదువుతున్న ధర్మసొత్ సింధుప్రియ జాతీయస్థాయిలో 400 మీటర్లు పరుగు పందెం పోటీలలో బంగారు పతకం సాధించింది, సింధు ప్రియా పరుగు పోటీలలో ప్రతిభ కనబరిచినందుకు అంతర్జాతీయ పరుగు పోటీలకు మన దేశం తరపున అర్హత సాధించింది. ఇంటర్నేషనల్ యూత్ గేమ్స్ చాంపియన్షిప్ నేపాల్ దేశంలోని పోకార పట్టణంలో 2024 సెప్టెంబర్ 1 నుండి 6 వరకు నేషనల్ యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ ఇండియా తరపున పాల్గొనబోతుంది. కావున మన దేశం తరపున పరుగు పందాల్లో గోల్డ్ మెడల్ సాగిస్తానని అన్నారు.




## ఆరు గ్యారంటీలు అమలు చెయ్యడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

బీజేపీ జిల్లా నాయకుడు పల్లె రమేష్ యాదవ్



అక్షర విజేత గజ్వేల్ : ఆరు గ్యారంటీలో అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని బీజేపీ సిద్దిపేట జిల్లా నాయకుడు పల్లె రమేష్ యాదవ్ అన్నారు. ఆదివారం ములుగు మండలంలోని విలేకరుల సమావేశంలో పల్లె రమేష్ మాట్లాడుతూ రైతు భరోసా పథకంలో ఎకరానికి రూపాయలు 15 వేలు ఇస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం కాలయపన చేస్తుందన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తుంది అన్నట్లు కేవలం లక్షలోపు రుణమాఫీ సవాలక్ష ఆంక్షలు విధిస్తున్నారని విరమించారు. కేవలం ఇరవై ముప్పై వేలు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్టు రెండు లక్షల రుణమాఫీ ఏ ఆంక్షలు లేకుండా వెంటనే రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతులకు పండించిన సన్న ధాన్యానికి బోనస్ గా రూపాయలు 500 ప్రకటించి చేతులెత్తేసిందన్నారు. ప్రజక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదుఅని అన్నారు.

## విద్యార్థి దశ నుండే మొక్కలు నాటడం నేర్చుకోవాలి.....

భావితరాలకు అవి ప్రాణ రక్ష

ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ శ్రీధర్ చారి

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- ఒక్కొక్కరు మొక్కలు నాటితే అది మహా వనం అవుతుందని, విద్యార్థి దశనుండే మొక్కలు నాటడం అవగాహన పిల్లలకు కల్పించాలని అవే భావితరాలకు ప్రాణ రక్షా అని ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ శ్రీధర చారి అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలోని గంగాపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద వన మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పండుగలకు శుభకార్యాలకు ఒక్కొక్క ముక్క నాటితే అవి పెరిగి భావితరాలకు ప్రాణ రక్ష కల్పిస్తాయని అన్నారు రెబ్బెన మండల కేంద్రంలో నర్సరీలో మొక్కలను పెంచడం జరిగిందని అన్నారు ముక్కలే అడవులుగా మారి ప్రాణవాయును ఇస్తాయని అడవుల వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని అన్నారు అడవులను కాపాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరమ్మ సెక్షన్ అధికారి ఎం



కోమ్మలు, ఏ రవీందర్ ఫారెస్ట్ బీట్ అధికారులు స్వాతి శ్రీలత ఏపీవో పంచాయతీ కార్యదర్శులు కస్తూరిబా గాంధీ విద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

## భారీ వర్షాల వల్ల కూలిన ఇల్లు



అక్షరవిజేత,జైనూర్ :జైనూర్ మండలం జంగావ్ గ్రామంలో గత వారం రోజులుగా కురుస్తున్న ఈదురుగాలులతో కూడిన వర్షాలకు ఆ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న ముంజన్ శంకర్ ఇల్లు కోల్పోయాడు. ఇంత నిరుపేద కుటుంబంలో పుట్టిన దంపతులు బలవన్మరణానికి పాల్పడడం చాలా బాధాకరం. వర్షాకాలంలో బట్టలూ, బట్టలూ పోగొట్టుకోవడం చాలా బాధాకరం, ఆదివారం కురిసిన భారీ వర్షానికి ఇల్లంతా కొట్టుకుపోయింది.

## సీఐ సాగర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బీపీ నాయక్.



అక్షర విజేత తల్లాడ/వైరా:స్థానిక సిఐ కార్యాలయం నందు సీఐ సాగర్ ను శనివారం నాడు కాంగ్రెస్ నాయకులు బిపి నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాల్లో గంజాయి బెడద ఉందని వారి దృష్టికి తీసుకువచ్చారు, ఇప్పటికే గంజాయి మహమ్మారిపై పలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ , రాబోయే రోజుల్లో టెక్నాలజీతో కూడిన పటిష్టమైన రాపిడ్ యాక్షన్ ఏజెన్సీ బృందాలను ఏర్పాటు చేసి గంజాయి రహిత సమాజాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భద్రు నాయక్, రమేష్ నాయక్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి కట్ట మైసమ్మను దర్శించుచున్న పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్



అక్షర విజేత, నారాయణఖేడ్:నారాయణాఖేడ్ మున్సిపల్ లోని శాస్త్రి నగర్ కాలనిలో ఆశడం మాసం బోనాల సందర్బంగా శ్రీ గడ్డి కట్ట మైసమ్మ పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ పీసీసీ సభ్యులు కుని పూరి రాజిరెడ్డి దర్శించుకోవడం జరిగింది ఈ సందర్బంగా కాలానివాసులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమం లో నారాయణాఖేడ్ నియోజికవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్,శాంతం దత్తు,భాను గౌడ్, కొండల్ రెడ్డి, జహంగీర్,గుత్తి రమేష్ తదితరులు కలరు

## ఖిల్లా మైసమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాలు

ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గము పరిధి ఆర్కే పురం డివిజన్లో శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయం, ఎన్టీఆర్ నగర్ పేస్ 3 లో జరుగుతున్న బోనాలు ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి.బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సబితా ఇంద్రా రెడ్డి,కి స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు దేవాలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలకడం జరిగినది.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి,కి వేద పండితులు తీర్ధ ప్రసాదములు అందజేసినారు..

ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలు సుఖ సంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించానని తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ఆశడంమాసం బోనాల పండుగ

**కీళ్ల మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నపంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**



**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం పరిధి ఆర్కే పురం డివిజన్లో శ్రీ ఖిల్ల మైసమ్మ దేవాలయం జరుగుతున్న బోనాల ఉత్సవాలకు విచ్చేసిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఘన స్వాగతం పలికిన మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కె ఎల్ ఆర్,,మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ,సరూర్ నగర్ డివిజన్ అధ్యక్షులు బోయినీ శంకర్ యాదవ్,రాష్ట్ర యువజన నాయకులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్,మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు బేర బాలకిషన్,డివిజన్ జనరల్ సెక్రటరీ ఇమ్రాన్ అలి,మాజీ వార్డ్ మెంబర్ కందటి జంగా రెడ్డి,మైనారిటీ ప్రెసిడెంట్ యూనస్ , అజీజ్,మహిళా అధ్యక్షురాలు అరుణ,సంగీత,శైలజ,రవాలి,సుశీల తదితరులు పాల్గొన్నారు.

## తగ్గుముఖం పట్టిన గోదావరి

**మద్యాహ్నం 1. వంటిగంటకికి 49.అడుగులు నీటిమట్టం వుంది** **అక్షరవిజేత:-భూర్గంపహాడ్,** భూర్గంపహడ్ లో వరద తగ్గుముఖం పట్టడం తో మొదలైన తెలంగాణ ,ఆంధ్ర రాష్ట్ర రావణ సౌకార్యం , అయినా ప్రమదం అంచున భూర్గంపహద్..

## మృత్తురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్**



**అక్షర విజేత గజ్వేల్** :(మర్కుక్ )సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం దుబ్బాసి అరుణ (45) అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ తండా పాండు గౌడ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు ీద్రోల్ల నర్సింలు,రవి,బాలయ్య,పోచయ్య,మహేష్,రఘుపతి,బాలకృష్ణ,కిష్టయ్య,నరేష్,మల్లయ్య తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా ఆషాడ మాసం బోనాలు

**అక్షర విజేత :సంగారెడ్డి** సదాశివపేట మండల పరిధిలోనిఆషాడ మాసం సందర్భంగా ఆదివారంనాడు వెల్టూరు గ్రామంలో బోనాల నిర్వహించారు. గ్రామంలోని మహిళలు బోనాలతో ఊరేగింపుగా దుర్గమ్మ మందిరం వరకు మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. శివసతుల పూనకాలతో పోతురాజుల విన్యాసాలతో యువకులు డ్యాన్సులతో అంగరంగ వైభవంగా బోనాలు ఊరేగింపు గా తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ సత్యం, సుదర్శన్, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, సురేష్, పాండు, యాదయ్య గ్రామ పెద్దలు మహిళలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## గవర్నమెంట్ హై స్కూల్ సదాశివపేటపూర్వ విద్యార్థుల సమ్మేళనం



**అక్షర విజేత :సంగారెడ్డి** సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం సదాశివపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, జోగప్ప, సురేష్, శ్రీనివాస్, చంద్రమౌళి, నరేష్, శంకర్ రావు ముఖ్య అతిథులుగా విచ్చేసి పూర్వ విద్యార్థులు ఆయురారోగ్యాలతో వారి కుటుంబం సుఖశాంతులతో దినదిన అభివృద్ధి చెందాలని ఆశీర్వదించడం జరిగింది .20 సంవత్సరాల తర్వాత మీరు కలుసుకోవడమే కాకుండా మమ్మల్ని కలపడం చాలా ఆనందదాయకం ఆనీ మిమ్మల్ని హర్షించదగ్గ విషయమని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులను అభినందించి కొనియాడారు .ఈ కార్యక్రమంలో 2002 - 2003 పూర్వ విద్యార్థి బృందం తదితరులు పాల్గొని, పూర్వం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. పూర్వ విద్యార్థుల తరపున ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానించి, జ్ఞాపకలను అందించడం జరిగింది.

# పేదలకు భూమి దక్కేవరకు పోరాటం

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు**




**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**అర్హులైన పేదలకు భూమి దక్కేవరకు పోరాడటమే ముదిగొండ భూ పోరాట అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అన్నారు. ముదిగొండ అమరవీరుల 17వ వర్ధంతి కార్యక్రమం స్థానిక మంచికంటి భవన్లో ఆదివారం జరిగింది. ముందుగా అమరవీరుల స్థూపానికి పార్టీ సీనియర్ నాయకులు వై.వెంకటేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ పదిహేడు సంవత్సరాల క్రితం పేదలకు ఇళ్ల స్థలాలు కావాలని రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నిర్వహించిన పోరాటాలు ఎంతోమంది పేదలను భూమి కొరకు ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకొచ్చేలా చేసాయని గుర్తు చేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి హెచ్చరికలు లేకుండా పాశవికంగా ముదిగొండలో కాల్పులు జరిపిందని ఆయన విమర్శించారు. శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న సిపిఎం శ్రేణులు హాజరైన ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం కాల్పులు జరిపిందని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సాగించిన నరమేధానికి ఏడుగురు అమరవీరులు బలయ్యారని అన్నారు. తర్వాత వచ్చిన పాలకులు కూడా పేదలకు భూమి ఆశ చూపించి ఓట్లు దండుకున్నారే తప్ప భూ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ప్రభుత్వాలు ఏవైనా ప్రజల పట్ల నిరంకుశంగా వ్యవహరించుతున్నాయని ఈ పద్ధతి విడనాడి ప్రజలు న్యాయమైన సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వాలు పూనుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేయకుండా పేపర్ ప్రకటనలకు పరిమితం కాకుండా తక్షణమే ఆచరణ రూపంలోకి తీసుకురావాలని ఆయన అన్నారు. ముదిగొండ అమరవీరుల స్ఫూర్తితో అర్హులైన పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు భూ పంపిణీ జరిగే వరకు పోరాటాలు కొనసాగించడమే ముదిగొండ భూ పోరాట అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ భూక్య రమేష్ పట్టణ కమిటీ సభ్యులు సందకూరి లక్ష్మి జునుమాల నగేష్ నందిపాటి రమేష్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సమ్మయ్య నాయకులు ఊపేశ్ సూరం ఐలయ్య చంద్రన్న రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల, కోతుల, పందుల బెడదనుండి రక్షించండి.

**నగరంలో ఇంటింటా వైద్య సర్వే చేయించండి.**

**సిపిఐ నగరకార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు**




**అక్షర విజేత, కరీంనగర్:** నగరంలో కోతులు, కుక్కలు, పందుల బెడద నుండి కాపాడాలని సిపిఐ పార్టీ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, నగర కార్యదర్శి పైడిపల్లి రాజు మాట్లాడుతూ.. కరీంనగర్ నగరంలో చాలా ప్రాంతాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని వీటిని అరికట్టడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా విఫలం చెందారని వారు విమర్శించారు. పాఠశాలలు, కళాశాలలు ఉన్న ప్రాంతాలలో ఈ కుక్కల బెడద తీవ్రంగా ఉందని పిల్లలు, మహిళలు అటువైపు వెళ్లాలంటే జంకు తున్నారని ఆరోపించారు. చాలా ప్రాంతాల్లో కుక్కలు మనుషుల మీదికి వస్తు దాడి చేస్తున్నాయని దీంతో అనారోగ్య పాలవుతున్నారని అన్నారు. కోతులు అయితే ఒకేసారి ఇంటి పైకి వచ్చి ఇంట్లో ఉన్న వ్యక్తులను బయటికి వెళ్లకుండా అడ్డుకుంటూ ఎవరైనా బెదిరించినట్లు చేస్తే వారిపైనే ఎగబడి గాయాల పాలు చేస్తున్నాయని తెలిపారు. అసలే వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పందులు చాలా ప్రాంతాల్లో స్వైర విహారం చేస్తున్నాయని గతంలోనే మున్సిపల్ అధికారులు ఊరు చివరన పందులకు షెల్టర్లు ఏర్పాటు చేశామని చెప్పారని మరి ఇప్పుడు ఈ పందులు ఏ విధంగా వస్తున్నాయని వారు అధికారులను ప్రశ్నించారు. కుక్కలు, కోతులు, పందులను నియంత్రించాల్సిన మున్సిపల్ వైద్యశాఖ అధికారులుపూర్తిగా వైఫల్యం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా నియంత్రించడం కోసం లక్షల రూపాయలు ప్రజల సొమ్మును మున్సిపల్ అధికారులు ఖర్చు చేస్తున్నారని కానీ డబ్బులు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆక్రోసం వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై మున్సిపల్ అధికారులకు పాలకవర్గ సభ్యులకు ఎన్ని సార్లు చెప్పిన పెడచెవిన పెట్టడం తప్ప అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. గత కొద్ది రోజులుగా పడుతున్నటువంటి వర్షాల వల్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని వీరికి వైద్య సౌకర్యాలు అందించాలని ఇంటింటా వైద్య సర్వే చేయించాలని కోరారు. నగరంలో ఈగలు, దోమల వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని డ్రైనేజీల వద్ద, ఇంటిపరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి ఫాగింగ్ కొట్టాలని కోరారు. ప్రభుత్వం ప్రజలు వ్యాధుల బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వసతులు కల్పించాలని వ్యాధుల బారిన పడ్డ వారికి వెంటనే వైద్యం అందించుటకు కృషి చేయాలని పేర్కొన్నారు. గత వారం రోజుల నుండి వర్షాలు పడుతున్న మున్సిపల్ మేయర్,కమిషనర్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. గతంలోనే నగర ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా లాంటి వ్యాధుల బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అలాంటి పరిస్థితులు రాకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**పులికంటి భాస్కర్ రెడ్డి**

**అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఇప్పలగూడెం గ్రామంలో శనివారం రోజుబ్యాగారి ఎల్లమ్మ మరణించడం జరిగింది.
విషయం తెలుసుకున్న న్యాయవాది పులికంటి భాస్కర్ రెడ్డి మృత్తు రాలి కుటుంబాన్ని పరామర్శించి వారి ఖర్చుల నిమిత్తం 3000రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# సిబిఎం చర్చిలో బాల్కనీ నీ ప్రారంభించిన సెమినరీ ప్రిన్సిపాల్.

**అక్షర విజేత కోటనందూరు**కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం కోటనందూరు లో సిబిఎం చర్చిలో సుమారు 200 మంది జనాలు పట్టే బాల్కనీని కాకినాడ బాప్టిస్ట్ థియాలజికల్ సెమినరీ ప్రిన్సిపాల్ కె రంజిత్ కుమార్ ప్రారంభించారు. సిబిఎం సంఘ ప్రెసిడెంట్ బి రూపస్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ ఎం మరిడియ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ దైవ సందేశం ఇస్తూ దేవుని పట్ల భయభక్తులు, విశ్వాసం కలిగి ప్రార్థన జీవితం కలిగియుండి దేవునిలో ఎదగాలని, తన పరుగు కడ ముట్టించి చివరి వరకు విశ్వాసం కాపాడుకోవాలని, గొంగళి పురుగు మాదిరిగా కాకుండా సీతాకోక చిలుకలా బ్రతకాలని సూచిస్తూ నిత్యరాజ్య వారసత్వాన్ని పొందుకోవాలంటే విశ్వాస జీవితం నిరీక్షణ కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ ఎన్ చిన్న సత్యనారాయణ, కోశాధికారి ఎన్ పి సుధాకర్, జాయింట్ సెక్రెటరీ పి ప్రసాద్, జాయింట్ ట్రెజరర్ ఎన్ జాన్, డీకంబోర్డు చైర్మన్ ఎన్ జాన్ విక్టర్, సంఘ మాజీ ప్రెసిడెంట్ బి శామ్యూల్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తుని నియోజకవర్గం భవిష్యత్తు ప్రణాళికల పై సమీక్ష సమావేశం.

**పొలిటి బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు.**

ప్రజా సమస్యల పరిష్కారం ప్రతి కార్యకర్త బాధ్యతగా స్వీకరించాలనితెలుగు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు.తుని నియోజకవర్గ భవిష్యత్తు ప్రణాళికలు,ప్రధాన సమస్యలు,వాటికి ఇవ్వాల్సిన ప్రాధాన్యత తదితర అంశాలన్నింటిని క్రోడీకరించేందుకుయనమల రామకృష్ణుడు మండలాల వారీగా పార్టీ నేతలతో సమీక్షిస్తున్నారు.ఇందులో భాగంగా ఇవాళ తుని, కోటనందూరు తొండంగి,మండలాల నాయకులతో యనమల సమీక్షాసమావేశాన్నినిర్వహించారు.ఈసందర్భంగా పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ ప్రజాఅవసరాలను గుర్తించిన వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఇందుకుఅనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తే ప్రాధాన్యతను బట్టినిధులు మంజూరు చేసేందుకు వీలు ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో యనమల రాజేష్,సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్,చింతంనీడి అబ్బాయి,గాడి రాజబాబు,గొర్లి అచ్చియ్యనాయుడు,పెంటకోట భాస్కర సత్యనారాయణ,కొయ్యా కేశవ్ తదితరులు పాల్గొన్నారు



# అంగరంగ వైభవంగా ఇందుర్తిలో విశ్వబ్రాహ్మణుల ఆశాడమాశ బోనాల సంబరాలు.

**అక్షర విజేత: చిగురుమామిడి** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోనీ విశ్వబ్రాహ్మణ కులస్థులు ఆషాడమాశంలో నిర్వహించే గ్రామదేవత పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ప్రతి ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు డప్పు చప్పుళ్ల బైండ్ల కళాకారుల నృత్యాల మధ్య ఆలయానికి బయలుదేరివెళ్లారు. అనంతరం అమ్మ వారికి నైవేద్యాన్ని సమర్పించారు. శివసత్తుల పూనకాలు, విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు, తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ కులస్థులు పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. ఈ బోనాల కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఇందుర్తి గ్రామ అధ్యక్షుడు చెల్పూరి విష్ణుమాచారి, ప్రధాన కార్యదర్శి మంథెన సాంబమూర్తి, ఉపాధ్యక్షుడు శ్రీరాముల సత్తయ్య, కోశాధికారి చెల్పూరి శంకరాచారి, రాజేందర్ మామిడాల సాంబమూర్తి,కుమార్, లింగమూర్తి,మధు, రాజమౌళి,రవీందర్, రాజశేఖర్,శ్రీరాముల లక్ష్మణ్,ఉత్తమచారి,చంద్రయ్య, సుందరయ్య,,బాలయ్య,సదానందం,వెంకటస్వామి,అంజయ్య,రాజేశం,ధర్మయ్య,లక్ష్మీపతి,కనుకయ్య,రమేష్, సంపత్,బ్రహ్మం, విశ్వబ్రాహ్మణ కుల బంధువులు పాల్గొన్నారు



# మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులకు సన్మానం

**మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో**

**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులను పార్టీ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ గా కొత్తూరు మహేష్ వైస్ చైర్మన్ గా మునిగాల రాజేందర్ ఇటీవల ప్రదీప్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం , మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మార్కెట్ కి వచ్చే రైతాంగానికి అన్ని వసతులు కల్పించడంతో పాటు వారికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీతో అందివచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రతీ రైతు యొక్క సమస్యలు వింటూ వాటి పరిష్కార దిశగా ప్రయత్నం చేయడంతో పాటు, ఎటువంటి భేషజాలు లేకుండా అందరి సలహాలు సూచనలు తీసుకుని మార్కెట్టును అభివృద్ధి చేసే విషయంలో జిల్లాలోనే మొదటి స్థానంలో ఉంచేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి శంకర్, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్లు చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, ఎల్లాల ఆదిరెడ్డి, గోస్కుల కొమురెల్లి, పత్తిపాక నరేష్, నాయకులు నిజానపురం చందు, గాజంగి రాములు, మావురపు రాములు, పెద్ది రాజేందర్, సత్తు శ్రీనివాస్, పెరుక శ్రీనివాస్, ఉదారం వేణు, కాసు వేణుగోపాల్ రాజు, మచ్చ రమేష్, మణిశంకర్ రెడ్డి, బండారి రాజేష్, నల్లాల అఖిల్, ఇరుకుల్ల సంతోష్, గడమల్ల గంగారాం, జక్కుల జనార్దన్, జహంగీర్, కళ్యాణపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# మాణిక్య ప్రభు మందిరం కమిటీ ఆధ్వర్యంలో బోనాలు

**అక్షర విజేత సంగారెడ్డి** మాణిక్య ప్రభు మందిరం నుండి బోనాలు ఊరేగింపుగా గాంధీ చౌక్ మీదుగా దుర్గమ్మ మందిరం వరకు మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. శివసతుల పూనకాలతో పోతురాజుల విన్యాసాలతో యువకులు డ్యాన్సులతో అంగరంగ వైభవంగా బోనాలు ఊరేగింపు గా తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఓదెల రాజేశ్వరిమాణిక్ రావు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ ఆలయ కమిటీ సభ్యులు చిదానందం, గాజుల కృష్ణ, మునిపల్లి ప్రభు, వాదోని చంద్రశేఖర్, విజయ్, మనోహర్, పవన్, రాజేష్, శ్రీనివాస్, కిరణ్, సూరారం సత్యనారాయణ, బాబు తదితరులు పాల్గొన్నారు.



# బాధితుడిని పరామర్శించిన పీసీసీ సభ్యులు కర్నే శ్రీనివాస్



**నారాయణఖేడ్** పెద్ద శంకరంపేట్ మండలం రామోజీపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రవి అనారోగ్యం తో బాధపడుతు ఆసుపత్రి నుండి ఇటీవల ఇంటికి వచ్చి విషయం తెలుసుకొని వారి ఇంటికి పీసీసీ సభ్యులు కర్నె శ్రీనివాస్ వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు.వారితో మాజీ ఎంపీపీ రాజు,సర్పంచ్ చెందర్, పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను గౌడ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల జాతర వేడుకల్లో పాల్గొన్న పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్

**అక్షర విజేత, నారాయణఖేడ్:**నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల పరిధిలోని దోసపల్లి గ్రామం లో నిర్వహించిన గ్రామ దేవతల బోనాల జాతర లో పాల్గొన్న పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ ,నారాయణాఖేడ్ నియోజికవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రు నాయక్, ఓం ప్రకాష్ , భాను గౌడ్, జహంగీర్, కొండల్ రెడ్డి, సర్దార్ నాయక్,మరియు గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు



## బోనాల జాతర వేడుకల్లో పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ షట్కార్

నారాయణఖేడ్‌లోని మహంకాళి నగర్ పోచమ్మ ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా బోనాలు



నిర్వహించి సందర్భంగా పాల్గొనీ అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ వారితో పాటు అశోక్ గౌడ్ మోహన్ గౌడ్ కళ్యాణి అశోక్ వెంకటేశం సాయి సంగమేశ్వర్, ఆలయ పూజారి గురురాజ్ శర్మ మరియు కాలనీవాసులు మరియు యువకులు పాల్గొన్నారు

## మిత్రుని కుటుంబానికి చిన్ననాటి స్నేహితుల ఆర్థిక సహాయం



**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి మండల కేంద్రంలోని భూపాలపట్నం గ్రామంలో నివసిస్తున్న పులి అంజయ్య అనారోగ్యం తో సౌదీ లో చనిపోగా ఇక్కడికి తీసుకు వచ్చి దహన సంస్కారాలు చేయడం జరిగింది. అతనితొ పాటుగా కలసి చదువుకున్న పూర్వ విద్యార్థులైన చిన్న నాటి స్నేహితులు 53580 రూపాయిలు జమ చేసి వారి కుటుంబ సబ్యులకు అందించారు ఈ కార్యక్రమంలోమునిగాల సుధాకర్ గౌడ్,ఆరెల్లి చంద్ర శేఖర్ గౌడ్,పచ్చునూరి తిరుపతి,మునిగాల రవీందర్,తాటిపెల్లి శివ,మాచర్ల ఆశీర్వాదం,సామల తిరుపతి,దేవసాని మార్కండేయ,శాఖల్ల నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం గిలకలదిండి మత్స్యకారుల వలకు చిక్కిన టన్నున్నర టేకు చేప....

కృష్ణాజిల్లా గిలకలదుండి మత్స్యకారుల వలకు టన్నున్నర టేకు చేప చిక్కింది. మూడు రోజుల క్రితం వేటకి వెళ్ళిన మత్స్యకారులు.....వలకు చిక్కిన చేపను అతి కష్టం మీద తీరానికి చేర్చారు.తీరానికి వచ్చిన తర్వాత క్రేన్ సహాయంతో టన్నున్నర టేకు చేపను ఒడ్డుకు తీసుకు రాగలిగారు. ఆయుర్వేద మందులు తయారీకి ఉపయోగపడే టేకు చేపను.... చెన్నైకు చెందిన వ్యాపారులు కొనుగోలు చేశారు.



## సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**అక్షర విజేత: చిగురుమామిడి** అవినీతికి తావులేని స్వచ్ఛమైన పాలనను ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి అన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా బిసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఆదివారం రోజున మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయ 2,97,500 లక్షల రూపాయల చెక్కులను పలు గ్రామాల లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్విరామంగా ప్రజల కోసం పనిచేస్తుందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు పరుస్తున్నామని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు ఐదు లక్షలు రూపాయలు ఉన్న ఆరోగ్యశ్రీ ని 10 లక్షల రూపాయలకు పెంచామని 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ను అందిస్తున్నామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఇందిరమ్మ గృహాలు అర్హులైన ప్రతి ఒక్క నిరు పేదకు అందిస్తామని స్పష్టం చేశారు పది సంవత్సరాల కాలంలో హామీలే తప్ప అమలు చేసింది లేదని ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని ప్రస్తుతం ఓ ఎమ్మెల్యే రైతు రుణమాఫీ సై అవాక్కులు చేవాక్కులు పేల్చడాని ఇప్పుడేమని సమాధానం చెప్తారని తిరుపతి రెడ్డి విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని గత ప్రభుత్వం తమ కార్యకర్తలకే పథకాలను అందించిందని కానీ



ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తుందని అన్నారు. మాటలు చెప్పే ప్రభుత్వం కాదని చేతల్లో చేసి చూపిస్తామని అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని ఎక్కడ ఎవరికి ఏ ఆపద వచ్చినా తమకు ఫోన్ చేస్తే తమ నాయకులు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తారని తిరుపతి రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ బోయిని వేణుగోపాల్ గ్రామశాఖల అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, వడియాల సుధాకర్ రెడ్డి, గాదెపాక సునీల్, వంగ కనకయ్య, ఎంద్ర అనిల్, ఎనగందుల లక్ష్మణ్, సింగిల్ విండో డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మోర ప్రవీణ్ కుమార్, నాయకులు మిట్టపల్లి ఆదర్శ్, మాచమల్ల కిషోర్, రొంటాల లావణ్య, దొడ్లరమణారెడ్డి, కానవేని శ్రీనివాస్, కవ్వంపల్లి సంజీవ్, జిల్లెల్ల రమేష్, భగవాన్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బీట్ ఆఫీసర్‌ని వెంటనే సస్పెండ్ చేయాలి

**ఆదివాసి సేన కో కన్వీనర్ తోలెం శ్రీను**

**పత్తి పంటను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారి మీద కేసులు నమోదు చేయాలని స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితులు**

**అక్షర విజేత దమ్మపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం అర్లపెంట అర్లపెంట గ్రామాములో వెలకం బొజ్జి. భూమిలో ఫా రెస్ట్ భూమి అని ఆర్లపెంటకు సంబంధించినటువంటి బీట్ ఆఫీసర్ అరుణ. ఇటీవల చేతికి వచ్చిన పత్తి పంటను ధ్వంసం చేసి ఆదివాసీల మీద దౌర్జన్యానికి దిగారని. అలాగే ఇట్టి భూములు సర్వేనెంబర్ 347/1 ఆరు ఎకరాల 21 కుంటలు కల భూమిని వెలకం సుమలత మరియు వారి కుటుంబీకులు తాత ముత్తాతల కాలం నుంచి జీడి మామిడి తోట వేసి సేద్యం చేస్తూ గిరిజనులు జీవనం సాగిస్తున్నారని,అందులో కొంత భూమిలో పత్తి పంటను వేసి సాగు చేస్తున్నారని ఇటీవల అకస్మాత్తుగా పట్టా భూమిలోకి అక్రమంగా ప్రవేశించి ఫారెస్ట్ అధికారి మరియు కొంతమంది సహాయంతో వేసినటువంటి పత్తి పంటను ధ్వంసం చేశారని. వారి మీద చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి సేన మండల కో కన్వీనర్ తొలెం శ్రీను మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో రెవెన్యూ పట్టా భూములలో ఎటువంటి ఉన్నత స్థాయి అధికారుల ప్రొసీడింగ్స్ లేకుండా ఏ రకంగా ధ్వంసం చేస్తారని. కనీస నియమ నిబంధనలో పాటించకుండా ఇబ్బందులకు గురి చేసినటువంటి వారి మీద తగు కమిషన్లలో ఫిర్యాదు చేస్తామని. అవసరమైతే క్రిమినల్ కేసు నమోదు చేయలేని పక్షంలో కోర్టు ద్వారా ప్రైవేట్ కంప్లైంట్ పెట్టి అయినా సరే క్రిమినల్ కేసులు నమోదు చేపిస్తామని ఉన్నత స్థాయి అధికారులకు వివిధ కమిషన్లలో ఫిర్యాదు చేస్తామని. వారికి వెంటనే ప్రభుత్వం నష్టపరహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు తదితరులు పాల్గొన్నారు,




## చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**అక్షర విజేత కొండపాక** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బర్మ కొమురయ్య , కొండపాక మండల అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్ లు కోరారు.గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచాలని కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ అభివృద్ధిలో పారిశుధ్య పనుల్లో రోజంతా పనిచేస్తున్న కార్మికులకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి జనాభా ప్రాతిపదికన కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులను



కోరారు.

## మున్నారు కాపు కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

**అక్షర విజేత: చిగురుమామిడి:**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోనీ పాతవాడ కు చెందిన మున్నారు కాపు కులస్తులు ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారుబోనాలను ఆదివారం రోజున వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మున్నారు కాపు కులస్తులు ప్రతి గడప నుండి బోనాలు తీసుకొని శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుల్ల మధ్య గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మున్నారు కాపు కులస్తులు మాట్లడుతూ పోచమ్మ. ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో



ఉండాలని, వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తోట లక్ష్మణ్, గంగిపల్లి సురేష్,గుమ్మడి భాలయ్య, గుమ్మడి వెంకటస్వామి,బంధేల తిరుపతి, ఈర్ల ఈశ్వరయ్య, గంగిపల్లీ హంసయ్య, మధను ముత్యాలు, తోట హన్మాండ్లు, ఈర్ల శ్రీను, ఈర్ల రంజిత్ మున్నారు కాపు కులస్తులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# స్థానిక సంస్థల్లో బీజేపీ గెలుపుకు కృషి చేయాలి

అక్షర విజేత కొండపాక రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు పెద్ద ఎత్తున విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు తిరుమల రావు, కుడిక్యాల రాములు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కుకునూర్ పల్లి మండలం కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి ఆధ్యర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి కార్యవర్గ సమావేశానికి వారు ముఖ్య అథితిలుగా హజరై మాట్లాడుతూ 6 గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ..ఇప్పటివరకు హామీలు అమలు చేయలేదని, మోసపూరిత వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెడుతుందని ఆరోపించారు. అనంతరం ఈ సమావేశంలో మల్లన్న సాగర్ అండర్ గ్రౌండ్ కెనాల్ లకుడారం వద్ద చుట్టూ ఉన్న చెరువులకు నీరు అందేలా పంపు హౌస్ ఏర్పాటు చేయాలి అని మల్లన్న సాగర్ కాలువ గురించి భూమి ఇచ్చిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలి అని , మండలంలో నేలకోన్న సమస్యల పై పోరాటం చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమం లో బిజేపి నాయకులు దాసరి స్వామి , సదానంద గౌడ్ , సంతోష్ రెడ్డి , గౌరారం క్రిష్ణ , నవీన్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు



# అర్చక సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులుగా సలాక రాజేశ్వర శర్మ- ప్రధాన కార్యదర్శి గా పెమ్మరాజు శ్యామసుందర్ లు ఏకగ్రీవ ఎన్నిక

### అర్చకుల సమస్యల డిమాండ్లను సాధిస్తాం... ప్రభుత్వంతో చర్చిస్తాం

అక్షరవిజేత, పాపన్నపేటఅర్చకుల సమస్యల సాధనకై నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డిమాండ్ల సాధనకై ప్రత్యేకంగా కృషి చేస్తామని మెదక్ జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు సలాక రాజేశ్వర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి పేమ్మరాజు శ్యాంసుందర్ లు తెలిపారు. మెదక్ జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం సర్వసభ్య సమావేశం చిన్న శంకరంపేట మండల వెంకట్రావుపల్లి (మడూర్) గ్రామం లో ఆదివారం నిర్వహించారు. సమావేశంలో ధూపదీప నైవేద్య అర్చకుల సమస్యలు, ఉద్యోగ భద్రత పై అధ్యక్షులు సలాక రాజేశ్వర శర్మ,జిల్లా ప్రధాన కార్యదర్శి పేమ్మరాజు శ్యాంసుందర్ ల ఆధ్వర్యంలో అర్చకులతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ మెదక్ జిల్లా సంఘాన్ని యధాతధంగా కొనసాగించుటకు జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అర్చకుల అందరితో అభిప్రాయ సేకరణ చేసిన అనంతరం రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ ఆమోదం తెలుపుతూ జిల్లా అధ్యక్షుడు గా సలాక రాజేష్ శర్మ, ప్రధాన కార్యదర్శిగా తిమ్మరాజు శ్యాంసుందర్ లను నియమిస్తున్నట్లు తెలపడంతో అర్చకులు అందరు కూడా ఏకగ్రీవంగా సంఘాన్ని పొడిగించడాన్ని చప్పట్లు కొడుతూ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ మధ్యకాలంలో జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి వెళ్లిన అర్చకులకు అధ్యక్షులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ అధ్యక్షులు గా టి. దత్తాత్రేయశర్మ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవిధంగా జిల్లాలో గల ప్రధాన కార్యదర్శి ఖాళీ ని భర్తీ చేశారు. ప్రధాన కార్యదర్శిగా జిల్లాలోని అర్చకులు పేమ్మరాజు శ్యాంసుందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం



అధ్యక్షులు సలాక రాజేశ్వర్ శర్మ, ప్రదాన కార్యదర్శి పి శ్యామసుందర్ లు మాట్లాడుతూ జిల్లాలోని అర్చకులు అందరూ ఐక్యతగా ఉండి సంఘానికి బలంగా ఉంటూ బలోపేతం చేయాలన్నారు. అర్చకులు అందరు కూడా విధి నిర్వహణలో ఉంటూ భగవంతుని సేవ చేయాలని అన్నారు. అర్చకుల సమస్యల సాధనకు నిరంతరం ధూపదీప నైవేద్యం జిల్లా అర్చక సంఘం పోరాటం చేస్తుందని పునరుద్ఘాటించారు అర్చకుల శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకొని పనిచేస్తామని పేర్కొన్నారు. రాబోయే రోజులలో ధూప దీప నైవేద్య దేవాలయాల కొరకు దరఖాస్తులను ప్రభుత్వం తీసుకోవడానికి సిద్ధంగా ఉందని, జిల్లా లో ఎవరైనా అర్చకులు దరఖాస్తు చేయాలనుకునే వారు వారి గ్రామాల్లోని దేవాలయాలను ఎండోమెంట్ కార్యాలయం లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అర్చకులందరికి విశ్వం శర్మ, వారి కుటుంబసభ్యులు భోజనవసతులు కల్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు గుడి చంద్రశేఖర్ బసవలింగప్ప, రమేష్ శర్మ,సంగమేశ్వర్, జిల్లా అధ్యక్షులు సలాక రాజేశ్వర్ శర్మ, కోశాధికారి ప్రవీణ్ శర్మ, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, కార్యవర్గ సభ్యులు, మెదక్ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన అర్చకులు, పాల్గొన్నారు.

# ఏడుపాయల వనంలో వనదుర్గాభవాని

### ఆధ్యాత్మిక శోభ- భక్తి పారవశ్యంతో ఏడుపాయల

### ఏడుపాయల్లో పోటెత్తిన భక్తజనం

### వనదుర్గాదేవి కి ఘనంగా బోనాలు

### అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

అక్షరవిజేత,పాపన్నపేటతెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రసిద్ధిచెంది దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారు ఆషాఢమాసం నాల్గోవ ఆదివారం వనంలో వనదుర్గాదేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. క్షేత్రంలో భక్తులు వేలాదిగా తరలి రావడంతో ఏడుపాయల భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం విశేషముగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు, కుంకుమార్చన, విశేశాలంకరణ పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం మంగలవాయిద్యం,గర్భాలయంలో కొలువుదీరిన వనదుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు శంకర్ శర్మ నేతృత్వంలో అర్చక బృందం ప్రత్యేకంగా వివిధ రకాల ఆకులు, పూల చెట్లతో వనదుర్గాదేవీగా అత్యంత సుందరంగా అలంకరించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థీవశర్మ, మురళీధర్, రాముశర్మ,పవన్ శర్మ తదితర అర్చకులు ఆషాఢమాస, విశేషాలంకార పూజలు నిర్వహించారు. అమ్మవారు కోటి సూర్యప్రభ కాంతులతో దీపాల మధ్య బంగారు వనదుర్గాదేవి అమ్మవారు వనం లో దగదగలాడుతూ భక్త జనావళి కి



దర్శనమిచ్చారు. దప్పుచప్పులు...బోనాల ఊరేగింపులు...శివసత్తుల శిగాలు, పోతారాజుల నృత్యాలు తో ఏడుపాయల ప్రాంతమంతా హోరెత్తింది. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ని దర్శించుకొని బోనాలు, ఒడిబియ్యం, కొబ్బరికాయలు, గాజులు, రవికలు, చీరలు, నిమ్మకాయలు,స్వీట్లు, ఫలాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కొందరు భక్తులు కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటక, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. కొంతమంది భక్తులు సంతాన ప్రాప్తి కలగాలని మహిళలు అమ్మవారి సన్నిదిలోని సంతాన గుండంలో భక్తిప్రవత్తులతో పుణ్యస్నానాలు ను ఆచరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ బాలాగౌడ్,ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

# బోనాల జాతర సంబరాల్లో పాల్గొన్న ఎంపీ సురేష్ శెట్కార్



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్. ఆదివారం నాడు నారాయణఖేడ్ పట్టణంలోని మహంకాళి నగర్ పోచమ్మ ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా బోనాల నిర్వహించడం జరిగినది. ఈ సంబరాల్లో ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు సుఖశాంతులతో ఉండాలనిప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. వారితో పాటు అశోక్ గౌడ్, మోహన్ గౌడ్, అశోక్, వెంకటేశం, సాయి సంగమేశ్వర్, ఆలయ పూజారి గురురాజ్ శర్మ మరియు కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో లేగ దూడ మృతి




అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్)మర్కుక్ మండలం చేబర్తి గ్రామ సమీపంలో రోడ్డు పక్కన ఉన్నటువంటి 25 కెవి సామర్థ్యం కలిగిన ట్రాన్స్ఫారం తక్కువ ఎత్తులో ఉండడం చేత ట్రాన్స్ఫారం తీగకు తగిలి ఒక్కసారిగా విద్యుత్ షాకుకు గురై లేగ దూడ అక్కడికి అక్కడే మృతి చెందింది. రైతు కుంటకొమ్ము లక్ష్మయ్య గత కొన్ని నెలలుగా పెంచుకుంటున్న లేగ దూడ మృతి చెందడంతో రైతు కుటుంబ సభ్యుల కన్నీరు మున్నీరయ్యాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ట్రాన్స్ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండడంవల్ల దాని చుట్టూ ఉన్నటువంటి గడ్డిని చూసి లేగ దూడ వెళ్లి విద్యుత్ తీగలకు తగలడం చేత మృతి చెందిందని రైతు కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ప్రభుత్వమే రైతును ఆదుకోవాలని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామ సమీపంలో తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ లను తగు రీతిలో మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులను వేడుకున్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

అక్షర విజేత,చొప్పదండిచొప్పదండి మండలం ఆర్నకొండ ఫ్యాక్స్ సీఈఓ చీకటి కుమార్ స్వామి యొక్క తండ్రి మొండయ్య గుండెపోటుతో మరణించగా ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంబోజి సునీల్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వీరి వెంట ఎలిగేటి నరేందర్ పాత్రికేయులు అనిల్ శేఖర్ సతీష్ చీకట్ల శ్రీనివాస్ పరామర్శించారు



అక్షర విజేత

## గురుకుల వెల్ఫేర్ కస్తూర్బా హాస్టల్ తనిఖీ చేసిన ఎంపిఓ ప్రవీణ్

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మండలంలోని తాటిపెల్లి బాలికల గురుకుల రెసిడెన్షియల్ హాస్టల్, మల్యాల లోని ఎస్సీ వెల్ఫేర్ మరియు గర్ల్స్ హాస్టల్,కస్తూర్బా గాంధీ హాస్టల్



లో శానిటైజేషన్, హాస్టల్లో నిర్వాణపై ఆదివారం ఎంపిఓ ప్రవీణ్ తనిఖీ చేశారు.హాస్టల్ ఆవరణను పెరిగిన పిచ్చి మొక్కలు గడ్డి తొలగించాలని బయోటెక్స్ స్ప్రే చేయించారు,వంట గదులను డార్మెటరీ రూమ్స్ తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.హాస్టల్ పరిసరాలు డార్మెటరీ రూములలో రాత్రి సమయా సరియైన లైటింగ్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని గుర్తించి లైటింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఎంపీఓ ప్రవీణ్ వెంట సెక్రెటరీ రాద,వై.బాబు,రాజు, నరేష్ ఉన్నారు.

## గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్ అందజేత



**అక్షర విజేత వడ్డేపల్లి** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల పరిధిలోని బుడమర్సు గ్రామపంచాయతీ చెందిన కీర్తిశేషులు ఉప్పల జోగేంద్ర ప్రసాద్ జ్ఞాపకార్థం వారి సతీమణి కరుణ కుమారుడు కృష్ణ ప్రసాద్ బుడమర్సు గ్రామపంచాయతీకి తమ సొంత నిధులతో బాడీ ఫ్రీజర్ ను అందజేశారు. వీరి యొక్క సేవకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకట్రామన్(చిన్ని), నాగ శిరోమణి గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వనదుర్గాదేవి ని దర్శించుకున్న మాజీ మంత్రి నేరేళ్ళ ఆంజనేయులు

**అక్షరవిజేత, పాపన్నపేట**ఏడుపాయల వన దుర్గాదేవి అమ్మవారిని ఉమ్మడి రాష్టం ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి నేరేళ్ళ ఆంజనేయులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఏడుపాయల ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఎస్ బాలాగౌడ్,ఆలయ అర్చకులు మాజీమంత్రి నేరేళ్ళ ఆంజనేయులు కు స్వాగతం పలికారు. అలయ గర్భాలయంలో వన దుర్గాదేవి అమ్మవారికి మాజీమంత్రి నేరేళ్ళ ఆంజనేయులు కుంకుమార్చన, వివిధ విశేష పూజలు ను చేశారు. ఆలయ అర్చకులు అమ్మవారి అనుగ్రహాన్ని, తీర్థప్రసాదాలను నేరేళ్ళ ఆంజనేయులు కు అందజేశారు.ఆలయ ఛైర్మన్ ఎస్ బాలాగౌడ్ మాజీ మంత్రి నేరేళ్ళ ఆంజనేయులు కు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.నేరేళ్ళ వెంట స్థానిక నాయకులు పోతేదార్ మల్లన్న తదితరులు ఉన్నారు.



## కాంట్రాక్టు కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లించాలని సీఐటీయూ డిమాండ్

**అక్షర విజేత బూర్గంపాడు** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం. కాంట్రాక్టు కార్మికులకు ప్రతి నెల 10వ తారీకులోపు వేతనాలు చెల్లించాలని కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఐటిసి ఎస్ పి డి కాంట్రాక్టు కార్మికుల గేట్లో కరపత్రాలు పంచుతూ వారి సమస్యల్ని యజమానికి తెలియజేస్తు. ఎస్ కే పాషా జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ, కాంట్రాక్టులు 10 తారీకు లోపు చెల్లించకపోతే యజమాన్యం చర్యలు తీసుకోవాలని.అని. అదేవిధంగా 13వ వేతనం ఒప్పందంలో చేసుకున్నటువంటి స్కిల్డ్ మ్యాట్రిక్స్ మరియు వి.ఆర్ఎస్ స్కిమ్ ను వెంటనే అమలుపరచాలి. కాంట్రాక్టు కార్మికులకు పని ప్రదేశంలో బోజనం వచ్చే విధంగా యజమాన్యం చర్యలు తీసుకోవాలి కాంట్రాక్టు కార్మికులకు నెలకు 26 డ్యూటీలు ఇవ్వాలి అని బైక్ స్టాండ్ ను వెంటనే ఏర్పాటు చేయాలి. పీఎం వి ఐ గేటు వద్ద టిఫిన్ పాయింట్లో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని.ప్రాజెక్ట్ కార్మికులకు బైక్ స్టాండ్ ను ప్రాజెక్టు గేటు పక్కకు మార్చాలిఅని. ప్రతి నెల ఇ.ఎస్.ఐ కార్పొరేషన్ కు ఐటిసి పిఎస్పీడీ నుండి సుమారు నెలకు 30 లక్షల రూపాయలు. కాంట్రాక్టు కార్మికులు మరియు యజమాన్యం కలిసి ఈఎస్ఐ



బోర్డుకి చెల్లిస్తున్నారని. కానీ ఈఎస్ఐ డిస్ప న్సరీలో సరైన సౌకర్యం లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. కావున యజమాన్యం వారు కార్పొరేషన్ తో చర్చలు జరిపి 50 పడకల ఆసుపత్రిని కట్టించాలని.యజమాన్యం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు,ఈ కార్యక్రమంలో కందాల వెంకటరెడ్డి. మర్రి వెంకట్ రెడ్డి. బత్తుల గోపాల్ రావు. డి రాము తదితరులు పాల్గొన్నారు,

## బీట్ ఆఫీసర్ ని వెంటనే సస్పెండ్ చేయాలి ఆదివాసి సేన కో కన్వీనర్ తోలెం శ్రీను

### పత్తి పంటను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారి మీద కేసులు నమోదు చేయాలని స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితులు

**అక్షర విజేత దమ్మపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం అర్లపెంట అర్లపెంట గ్రామాములో వెలకం బొజ్జి. భూమిలో ఫా రెస్ట్ భూమి అని ఆర్లపెంటకు సంబంధించినటువంటి బీట్ ఆఫీసర్ అరుణ. ఇటీవల చేతికి వచ్చిన పత్తి పంటను ధ్వంసం చేసి ఆదివాసీల మీద దౌర్జన్యానికి దిగారని. అలాగే ఇట్టి భూములు సర్వేనెంబర్ 347/1 ఆరు ఎకరాల 21 కుంటలు కల భూమిని వెలకం సుమలత మరియు వారి కుటుంబీకులు తాత ముత్తాతల కాలం నుంచి జీడి మామిడి తోట వేసి సేద్యం చేస్తూ గిరిజనులు జీవనం సాగిస్తున్నారని,అందులో కొంత భూమిలో పత్తి పంటను వేసి సాగు చేస్తున్నారని ఇటీవల అకస్మాత్తుగా పట్టా భూమిలోకి అక్రమంగా ప్రవేశించి ఫారెస్ట్ అధికారి మరియు కొంతమంది సహాయంతో వేసినటువంటి పత్తి పంటను ధ్వంసం చేశారని. వారి మీద చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి సేన మండల కో కన్వీనర్ తొలెం శ్రీను మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో రెవెన్యూ పట్టా భూములలో



ఎటువంటి ఉన్నత స్థాయి అధికారుల ప్రొసీడింగ్స్ లేకుండా ఏ రకంగా ధ్వంసం చేస్తారని. కనీస నియమ నిబంధనలో పాటించకుండా ఇబ్బందులకు గురి చేసినటువంటి వారి మీద తగు కమిషన్లలో ఫిర్యాదు చేస్తామని. అవసరమైతే క్రిమినల్ కేసు నమోదు చేయలేని పక్షంలో కోర్టు ద్వారా ప్రైవేట్ కంప్లైంట్ పెట్టి అయినా సరే క్రిమినల్ కేసులు నమోదు చేపిస్తామని ఉన్నత స్థాయి అధికారులకు వివిధ కమిషన్లలో ఫిర్యాదు చేస్తామని. వారికి వెంటనే ప్రభుత్వం నష్టపరహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు తదితరులు పాల్గొన్నారు,

## కాంట్రాక్టు కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లించాలని సీఐటీయూ డిమాండ్

**అక్షర విజేత బూర్గంపాడు** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం. కాంట్రాక్టు కార్మికులకు ప్రతి నెల 10వ తారీకులోపు వేతనాలు చెల్లించాలని కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఐటిసి ఎస్ పి డి కాంట్రాక్టు కార్మికుల గేట్లో కరపత్రాలు పంచుతూ వారి సమస్యల్ని యజమానికి తెలియజేస్తు. ఎస్ కే పాషా జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ, కాంట్రాక్టులు 10 తారీకు లోపు చెల్లించకపోతే యజమాన్యం చర్యలు తీసుకోవాలని.అని. అదేవిధంగా 13వ వేతనం ఒప్పందంలో చేసుకున్నటువంటి స్కిల్డ్ మ్యాట్రిక్స్ మరియు వి.ఆర్ఎస్ స్కిమ్ ను వెంటనే అమలుపరచాలి. కాంట్రాక్టు కార్మికులకు పని ప్రదేశంలో బోజనం వచ్చే విధంగా యజమాన్యం చర్యలు తీసుకోవాలి కాంట్రాక్టు కార్మికులకు నెలకు 26 డ్యూటీలు ఇవ్వాలి అని బైక్ స్టాండ్ ను వెంటనే ఏర్పాటు చేయాలి. పీఎం వి ఐ గేటు వద్ద టిఫిన్ పాయింట్లో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని.ప్రాజెక్ట్ కార్మికులకు బైక్ స్టాండ్ ను ప్రాజెక్టు గేటు పక్కకు మార్చాలిఅని. ప్రతి నెల ఇ.ఎస్.ఐ కార్పొరేషన్ కు ఐటిసి పిఎస్పీడీ నుండి సుమారు నెలకు 30 లక్షల రూపాయలు. కాంట్రాక్టు కార్మికులు మరియు యజమాన్యం కలిసి ఈఎస్ఐ బోర్డుకి చెల్లిస్తున్నారని. కానీ ఈఎస్ఐ డిస్ప న్సరీలో సరైన సౌకర్యం లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. కావున యజమాన్యం వారు కార్పొరేషన్ తో చర్చలు జరిపి 50 పడకల ఆసుపత్రిని కట్టించాలని.యజమాన్యం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు,ఈ కార్యక్రమంలో కందాల వెంకటరెడ్డి. మర్రి వెంకట్ రెడ్డి. బత్తుల గోపాల్ రావు. డి రాము తదితరులు పాల్గొన్నారు,



## కొడుకు మృతి మరవకముందే తల్లి మృతి

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండల కేంద్రానికి చెందిన బెక్కం లక్ష్మి ఆదివారం ఆకస్మికంగా మృతి చెందింది మృతురాలి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్థానిక నాయకులతో 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పది రోజుల కింద మృతురాలి కుమారుడు పెద్దపులి వేషం వేసి గుండెపోటుతో మరణించాడు,ఆ బాధ నుండి తెరుకముందే ఆ కుటుంబానికి మరో తీరని విషాదం జరగడంతో వారి కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి,బత్తిని శ్రీనివాస్ గౌడ్,మ్యాక లక్ష్మన్,ఆగంతం వంశీ,శనిగరపు తిరుపతి,యండి ఇమామ్,వీరబత్తిని ప్రతాప్,తాళ్ల హరినాథ్,కట్కూరి ప్రశాంత్,నల్లాల సాయి,కోటపెల్లి బాబు ఉన్నారు.



